# సామాజిక ఉద్యమకారుడు

# గొర్రెపాటి నరేంద్రనాథ్

## సంస్మరణ సభ



| సమయం : సాయంత్రం గం॥ 5.00 లకు తేదీ: 13-08-2009 |
|---|
| స్థలం : సుందరయ్య విజ్ఞాన కేంద్రం |

అనేక రంగాలలో, ఉద్యమాలతో కలిసి నిర్దిష్టంగా, నిశ్శబ్దంగా పనిచేసు కుంటూ పోతున్న గొర్రెపాటి నరేంద్రనాథ్ (సన్నిహితులకు నరేన్) జూలై 5వ తేదీన మరణించారు. ఏడాది క్రితమే నరేన్‌కు మెదడు కేన్సర్ వచ్చిందని తెలిసినప్పటికీ 56 ఏళ్ళ వయస్సులోనే ఆయన మృతి చెందడం ప్రజా ఉద్యమాలతో, సంస్థలతో పరిచయం ఉన్న వాళ్ళందర్నీ కలచివేసింది.

చిత్తూరు జిల్లా రైతు కుటుంబంలో పుట్టిన నరేన్, ప్రజలు కనీస జీవనావసరాలపై కూడా పట్టుకోల్పోతున్నారని నిరంతరం ఆవేదన పడ్డాడు. అభివృద్ధి పేరు మీద ప్రస్తుతం జరుగుతున్న విధ్వంసం దీర్ఘకాలంలో సమాజం మొత్తానికి హాని చేస్తుందని హెచ్చరించాడు. ప్రకృతికి, సమాజానికి కనీస హాని మాత్రమే జరిగేలా అభివృద్ధి నమూనా ఉండాలని ఆశించాడు. వ్యవసాయ రంగంలో తన వంతు ప్రయోగాలు చేసాడు. మన ఆమోదంతో, మన ఎరుక పరిధిలో తయారయ్యే వస్తువులను మాత్రమే నిత్య జీవితంలో వాడాలనే గాంధేయ ఆశయాన్ని జీవించి చూపాడు. మనందరం మనపైన, మన చుట్టూ ఉన్న సమాజంపైన కూడా పూర్తిగా పట్టుకోల్పోతున్న నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో మన మధ్య ఇలాంటి మనిషి ఒకనాడు తిరుగాడాడంటే ఇప్పటి తరం ఆశ్చర్యపోవాల్సిందే.

వ్యవసాయ రంగంలో ఎలా సాహసించి ప్రయోగాలు చేసాడో, అలాగే విద్యుత్ రంగ సంస్కరణలలో రైతు గొంతు విన్పించడానికి తపించాడు.

మధ్యతరగతి రైతయిన నరేన్ భూసంస్కరణల ఉద్యమాన్ని నెత్తికెత్తుకోవడమే గాక, వ్యవసాయ కూలీల సమస్యలపై నిర్దిష్టంగా పని చేసాడు. అగ్రకులంలో పుట్టిన ఆయన, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం తన ఇంటినుంచే ప్రారంభించాడు. గాంధేయవాదైనా, అంబేద్కర్ వాదుల, దళితుల ప్రేమను, మన్ననను పొందగలిగిన అరుదైన వ్యక్తిత్వం నరేన్‌ది. ఐ.పి.యస్. ఉత్తీర్ణుడైనా (ఈ విషయం కనీసం సన్నిహితులకు కూడా తెలియదు) అందులో చేరక, హక్కుల రంగంలో తనదైన ముద్రను వేయడానికి కృషి చేశాడు. నిజ జీవితంలో లోతైన నైతిక విలువలతో జీవించినా, ఏనాడు ఇతరుల నైతికత మీద తీర్పులు చెప్పలేదు. తనతో విభేదించే వారిపట్ల గౌరవం చూపడమే కాదు తాను నమ్మిన విలువలను ఆచరించడానికి ఏనాడూ వెనకాడలేదు. హింసను ఏ మినహాయింపులు లేకుండా వ్యతిరేకించినా, కటకటాల వెనక మగ్గుతున్న వారి హక్కుల గురించి కూడా గొంతెత్తాడు. ఎప్పుడూ చెరగని నవ్వుతో కనిపించేవాడు. చాలా ఆధ్యాత్మిక మనిషి అయినా మతంలో విశ్వాసం తన చివరి రోజులలోను కలగలేదు. ఉన్నత విద్యావంతుడైనా, సామాజిక సమస్యలపై లోతైన అవగాహన ఉన్నా నరేన్ తనను ఒక సామాన్య కార్యకర్తగా, మనిషిగానే ప్రపంచానికి పరిచయం చేసుకున్నాడు.

అసాధారణమైన సామాజిక కృషి చేస్తూ, సాధారణ మనిషిగా జీవించడమెలాగో ప్రపంచానికి చూపినవాడు నరేన్. ఆయన సామాజిక కృషి నుండి, జీవితం నుండి స్ఫూర్తి పొంది అటువంటి కార్యాచరణలో నిమగ్నం కావడమే మనం ఆయనకు ఇవ్వగల ఘన నివాళి.

**- నరేంద్రనాథ్ స్మరణలో**

**సంస్థలు, అభిమానులు, సన్నిహితులు**

మానవహక్కుల వేదిక, భూ సంస్కరణ కార్యాచరణ ఉద్యమం, రాష్ట్రీయ రైతు సేవా సమితి, ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం, జాతీయ ప్రజా ఉద్యమాల సమాఖ్య (NAPM), భూ కమీషన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్.

Hyderabad Book Trust, Knowledge in Civil Society, Centre for World Solidarity, Centre for Sustainable Agriculture, Deccan Development Society, Centre for People's Forestry, Forum for Sustainable Development, Movement Against Uranium Project, Forum for Better Hyderabad.

సి.కె. నారాయణరెడ్డి, శంకరన్, కె.ఆర్. చౌదరి, కె.జి. కన్నాబీరన్, రమా మేల్కోటే, మధు, సాగరి, ఉష, రవి, కేశవరావ్ జాదవ్, వరవరరావు, రామచంద్రమూర్తి.

---

ప్రచురణ కర్త : కె. మురళి, పి-1, రత్ననిధి టవర్స్, స్ట్రీట్ నెం. 4, స్నేహపురి కాలనీ, హైదరాబాద్ - 76. ఫోన్ : 040-27158832.
www.humanrightsforum.org